17వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 18 ఫిబ్రవరి 2024 పేజీలు : 9

## కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై పవర్ ప్రజెంటేషన్

### జిల్లా కలెక్టర్‌లు, అధికారులతో ఎంఏ యుడి ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ సమీక్ష



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): కొడంగల్ నియోజకవర్గంలో వివిధ అభి వృద్ధి పనులకు ప్రతి పాదనలు రూపోం దించేందుకు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపాల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ అధికారులతో సమీక్షా నిర్వహించారు. మిగతా 3లో

### సఫాయి కర్మచారుల సంక్షేమం కోసం

## అధికారులు కృషి చేయాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : సఫాయి కర్మచారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సక్రమంగా అమలు చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అన్ని చర్యలు చేపట్టాలని సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ ఛైర్మన్ ఎమ్.వెంకటేశం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. శనివారం నాడు సమీకృౣఎత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ ఛైర్మన్ ఎమ్. వెంకటేశం సఫాయి కర్మచారులకై జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న పథకాల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి , జిల్లా అధికారులు, జీ.హెచ్.ఎం.సి అధికారులు, మున్సిపల్ కమీషనర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కమీషన్ ఛైర్మన్ మాట్లాడుతూ... సఫాయి కర్మచారులకు పునరావాసం కల్పించుటలో ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సఫాయి కర్మచారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్లలో, మున్సిపాల్టీలలో పని చేస్తున్న సఫాయి కర్మచారులకు వేతన స్లిప్, పిఎఫ్, ఇయస్ ఐ, బీమా అందిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్లు తెలిపారు. సఫాయి కర్మచారులు అశుభ్రమైన ప్రాంతాలలో పారిశుద్య పనులు చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని వీరు నివసించే ప్రాంతాలలో సంవత్సరానికి 2 సార్లు తప్పని సరిగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మిగతా 2లో

## జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా రెడ్డిపై అవిశ్వాసం

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌ను కలిసి తీర్మాన పత్రాన్ని అందజేసిన బీఆర్ఎస్ జడ్పీటీసీలు
- జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు పదవికి కూడా చేయాలి
- జడ్పీ వైస్ చైర్మెన్ బి.విజయ్ కుమార్
- తీర్మానం పత్రం అందజేసిన అనంతరం అజ్ఞాతంలోకి బీఆర్ఎస్ జడ్పీటీసీలు....?




జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ సునీతా రెడ్డి పై అవిశ్వాసం పత్రం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అందజేస్తున్న బిఆర్ఎస్ జడ్పిటిసి సభ్యులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి17):వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతా రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు శనివారం వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ జడ్పిటిసిలు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ కు తీర్మాన పత్రాన్ని అం దించారు. ఇటీవల బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన జడ్పి చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మెజారిటీ సభ్యులున్న బిఆర్ఎస్ జడ్పిటిసిలు 12 మంది సంతకాలతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌ను కలిసి తీర్మాన పత్రాన్ని అందించారు. జిల్లాలో 18 మంది జడ్పిటిసిలు ఉండగా వీరిలో 14 మంది బిఆర్ఎస్ జడ్పీటీసీ సభ్యులు ఉండగా, చైర్మన్ తో పాటు 4 కాంగ్రెస్ జెడ్పిటిసి సభ్యులు ఉన్నారు. కాగా 14 మంది సభ్యులు ఉన్న బిఆర్ఎస్ జడ్పీటీసీలలో 12 మంది జడ్పి టిసిలు హాజరై తీర్మాన పత్రం అందించారు. బొమ్మరాసిపేట జడ్పిటిసి అరుణ దేశాయ్ కలెక్టరేట్‌కు రాలేదు కాని ఆమె భర్త మాత్రం బిఆర్ఎస్ జడ్పిటిసి లకు మద్దతుగా కలెక్టరేట్ కు వచ్చారు. ఈ సందర్భంగా జడ్పి వైస్ చైర్మన్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మిగతా 3లో

## తెలంగాణ రాష్ట్రం సాధించిన ధీరుడు కేసీఆర్

### -చేవెళ్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు -చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 17) :తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కార్యకర్తలకు కేక్ తినిపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రత్యేక తెలంగాణ సాధనకు తన ప్రాణాలను సైతం లేకచేయకుండా పోరాడి ప్రత్యేక రాష్ట్రం సాధించారని తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ః 1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వేడుకున్నారు. అనంతరం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, బూర్ల సాయినాథ్, శేరి రాజు, అబ్దుల్ గని, మద్దెల జంగయ్య, మద్దెల చింటూ, వెంకటేష్‌ముదిరాజ్, మహేందర్, విఘ్నేశ్‌గౌడ్, శంకరయ్య, నరేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచులు రాంరెడ్డి, కేసారం శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పైలెట్‌ను నమ్మించి నట్టేట మోసం చేసిన కొందరు నేతలు

- ఎన్నికల ముందు నమ్మించి ఎన్నికల్లో దగా చేసిన నేతలు.
- మోసగాళ్లకే ప్రాధాన్యత ఇచ్చి మోసపోయిన పైలెట్..!
- అసెంబ్లీ ఎన్నికల్లో బిల్డప్ ఇచ్చిన కొందరు నేతలు ఇప్పుడు ఒక్కొక్కరు కాంగ్రెస్ లోకి జంప్



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః తెలంగాణ రాష్ట్రంలోని చిత్రవిచిత్రాల రాజకీయాలకు నిలయంగా మారిన వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో రాజకీయాలు రోజుకొక మలుపు తిరుగుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొని 'నువ్వా-నేనా' అన్న రీతిలో పోరాడి అతి సల్ప మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి ఓటమి చెందగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి విజయం సాధించిన విషయం తెలిసిందే. మిగతా 3లో

# తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి 70వ జన్మదిన వేడుకలు

## కెసిఆర్‌కు బిఎంసి అధ్యక్షుడితో పాటు ప్రజాప్రతినిధులు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు




బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17); ఉద్యమ కాలమైనా, పరిపాలనా ప్రస్థానమైనా ... తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు. మహేశ్వర నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బిఎంసి అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చంద్రశేఖర రావుకు జన్మదిన శుభాకాంక్షలు జై తెలంగాణ నినాదలతో తెలియజేశారు. తెలంగాణకు చేసిన సంక్షేమ పథకాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ... నిత్యం తెలంగాణనే శ్వాసించిన నాయకుడు మన కెసిఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు. తెలంగాణ ప్రజలకు అందుబాటులో ఉంటూ హక్కులు, వాటాలకు అన్యాయం జరిగితే పోరు గళమే గర్జించే కేసీఆర్ అని అన్నారు. బడంగ్పేట్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు కార్యకర్తలు నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాల ఘనంగా జరుపుకుంటున్న బి ఆర్ ఎస్ కార్యకర్తల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలగా తెలంగాణ ప్రజలు ఆశీస్సులు ఎల్లప్పుడు కెసిఆర్ పై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్‌లో పందెం గుండు పోటీలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 17) : మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన బండలాగుడు పోటీలు విజయవంతమయ్యాయి. ఎండ్లతో బండలాగు పోటీలను మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ, ఎంపిటీసి నాలాపురం వందన శ్రీనివాస్ రెడ్డి, ఎమిరెడ్డి రంగారెడ్డితో కలిసి స్థానిక ఎస్సై ఏ శ్రీకాంత్ జోడెద్దుల బండలాగు పోటీలను ప్రారంభించారు. బండలాగు పోటీలలో 9జంటల జోడెద్దులు పాల్గొన్నాయి. పోటీలలో విజయం సాదించిన ఎద్దులకు మొదటి బహుమతి కడారి పెద్ద జంగయ్య15 వేలు రూపాయలు నగదు, రెండవ బహుమతి బైకని రాములు 10వేల రూపాయలు నగదు, తృతీయ బహుమతి గోసుల కృష్ణయ్య 5 వేల రూపాయలు నగదును అందుకున్నారు. పందెం గుండు పోటీలలో విజయం సాధించిన మూడు కాడెద్దుల జంటల రైతులకు నగదు బహుమతులు వంగూరి మహేష్ సహకారంతో అందజేశారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై ఎ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎండ్ల బండ పోటీలు గ్రామస్థులు సురక్షితంగా నిర్వహించుకోవాలన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు గ్రామస్థులు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్థులు చూసుకోవాలన్నారు. స్వామివారి ఆశీస్సులు అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు, వ్యవసాయరంగంలో, పాడి పరిశ్రమల రంగంలో, వ్యాపారస్తులకు, విద్యావంతులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలే భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వెంకటేశ్వర శర్మ, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, పర్వతాలు, శ్రీను, మల్లేష్, రాకేష్, ప్రకాష్, శివ, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### సఫాయి కర్మచారుల సంక్షేమం కోసం

## అధికారులు కృషి చేయాలి

**_మొదటిపేజీ తరువాయి..._** సఫాయి కర్మచారులకు ఉపాధి కల్పనలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లలో కర్మచారులను నియమించి వీరికి ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను అందించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాలు వారు సద్వినియోగపర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా కార్మికులకు ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సఫాయి కర్మచారులకు ప్రధానమంత్రి భీమా యోజన స్కీమ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, సైబరాబాద్ డిసిపి (క్రైమ్) నర్సింలు, జిల్లా పరిషత్ సీఈఓ కృాఎష్ణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామారావ్, జిల్లా ఎస్.సి.కార్పొరేషన్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎల్.డి.ఎమ్.కుసుమ, సఫాయి కర్మచారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ 70వ జన్మ దినోత్సవ వేడుకలు





బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 17); తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవ వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ మీర్పేట్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం కామేష్ రెడ్డి మాట్లాడుతూ... కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లు అందరికీ అందేటట్లు వాటి మీద ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరఫున పోరాడదాం అని పిలుపునిచ్చారు. ఉన్న కార్యకర్తలు కెసిఆర్ వేమాడే ఉన్నారని అన్నారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ... నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన కేసీఆర్ ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలగా ఉండాలని ప్రజల తరఫున ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ రజాక్, నాయకులు దీప్ లాల్ చౌహాన్, సిద్దాల బీరప్ప, సిద్దాల అంజయ్య, సునీత బాల రాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, శీను నాయక్, నాగరాజు, సాయి, ఉపేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చందర్‌రెడ్డికి సంగీభావం తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 17) : ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానీతులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు రాబోయే లోకసభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచందర్ రెడ్డి న్యాయ యాత్ర సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రబాకర్‌రెడ్డి ఆద్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు చల్లా వంశీ చందర్‌రెడ్డికి కలిసి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఉప సర్పంచ్ బి నర్సింలు, చర్ల వెంకట్ రెడ్డి, పి అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ హిమగిరినగర్ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి : అంకం శ్రీనివాస్, తలారి పాండులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కార్పోరేషన్ జలమండలి సెక్షన్ మేనేజర్‌ను కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, రెండవ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి తలారి పాండులు కోరారు. ఈ మేరకు శనివారం మేనేజర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని రెండవ వార్డులో మంచినీటి సమస్య తీవ్ర స్థాయిలో ఉందన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని, జలమండలి అధికారులను కోరామని తెలిపారు. దీంతో పాటు వినియోగదారులకు క్యాన్ నెంబర్ కూడా మంజూరు చేయాలని అధికారులు కోరారు. ఈకార్యక్రమంలో హిమగిరినగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి డోకూరి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 17) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామంలో పేదింటి ఆడబిడ్డ వివాహానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి దంపతులు, గ్రామ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం ఆర్థిక సహాయం చేశారు. దేవునిపడకల్ గ్రామానికి చెందిన రాజమోని యాదయ్య తన కూతురు మహేశ్వరి వివాహానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా మాజీ సర్పంచ్ శ్రీశైలంను కోరగా స్పందించిన శ్రీశైలం మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ప్రభాకర్ రెడ్డి దంపతులు ఆడకూతురు వివాహానికి తమ వంతు సహకారంగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించగా మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం 5వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రామస్వామి, రమేష్, శంకర్, శ్రీను, మల్లేష్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాహయం అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 17) : మండల పరిదిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బురమోని పాపమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా పాపమ్మ మృతి విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి వప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మృతురాలి కుటుంబా సభ్యులకు తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గ్రామ నాయకుల ద్వారా అందజేశారు. అదేవిధంగా గ్రామ ఎంపిటిసి సునీత సుదర్శన్ రెడ్డి 2వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, వార్డు సభ్యులు సొప్పరి శ్రీనివాసులు, పబ్బతి వెంకటయ్య, నాయకులు అంజన్ రెడ్డి, చంద్రయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై పవర్ ప్రజెంటేషన్



**మొదటిపేజీ తరువాయి...** వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్‌లు సి.నారాయణరెడ్డి, కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్‌లు రాహుల్‌శర్మ, మహంక్ మిట్టల్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డిలతో పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు స్వయం సహాయక సంఘాల సభ్యులతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ స్వయం సహాయక సంఘాల పనితీరు, కుటుంబాల నేపథ్యం, స్థితిగతులు, పిల్లల చదువులు తదితర అంశాలపై వారితో ముఖాముఖిగా మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు యోచిస్తుందన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళల్లో మనోధైర్యం కల్పించబడుతుందన్నారు. మహిళలు మరింత అభివృద్ధి చెందేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. ఉన్నత చదువులు చదివి మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉంటూ కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకోవడం అభినందనీయం అన్నారు. మహిళా సంఘాల సభ్యులు తమ పిల్లలను బాగా చదివించాలని సూచించారు. అనంతరం కొడంగల్ మున్సిపల్‌లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, స్థలాల పరిశీలన, కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ వెంకటేశ్, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ పెంటయ్య



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలని డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో పెంటయ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడానికి క్రికెట్ టోర్నమెంట్, మేము సైతం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మొదటి బహుమతి 1లక్ష రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎంపిటిసి ఆరిఫ్ ఖాన్ వివిధ గ్రామా ల క్రికెటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కేంద్ర మాజీ మంత్రి, గారపాటి రేణుకా చౌదరి ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రం రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రేణుకా చౌదరి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరవున పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చున్ను పాషా, గోపాల్ రెడ్డి, యాదగిరి, నయీమ్, రమేష్, అస్లాం, నరేష్ పాల్గొన్నారు.

# జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా రెడ్డిపై అవిశ్వాసం

**మొదటిపేజీ తరువాయి...** బిఆర్ఎస్ కండవాతో గెలిచిన సునీతా రెడ్డి తన పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలన్నారు. పట్నం ఫ్యామిలీతో ఈ ప్రాంతానికి నష్టమే జరిగింది తప్పా లాభం చేకూరలేదన్నారు. కేవలం పదవీ వ్యామోహంతో ఆదరించిన పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరటం ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అవిశ్వాసం ఇచ్చిన వారిలో దోమ జెడ్పిటిసి నాగిరెడ్డి, దౌల్తాబాద్ జెడ్పిటిసి మహిపాల్, పూడూరు జడ్పిటిసి మేఘమాల, ధారూర్ జడ్పిటిసి సుజాత, నవాబుపేట జడ్పిటిసి కాలే జయమ్మ,, కోడంగల్ జడ్పిటిసి నాగరాణి, పరిగి జడ్పిటిసి హరిప్రియ, తాండూర్ జడ్పిటిసి గౌడి మంజుల, వికారాబాద్ జడ్పిటిసి ప్రమోదిని, మర్పల్లి జడ్పిటిసి మధుకర్, కుల్కచర్ల జెడ్పిటిసి రామ్‌దాస్ నాయక్‌లు ఉన్నారు.

**★తీర్మానం పత్రం అందజేసిన అనంతరం అజ్ఞతంలోకి బీఆర్ఎస్ జడ్పీటీసీలు....?**

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన అనంతరం బీఆర్ఎస్ పార్టీ జడ్పీటీసీలు అందరూ అజ్ఞతంలోకి వెళ్లినట్లు విస్వసనీయ సమాచారం.కాంగ్రెస్ పార్టీ నాయకులు,జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి తరపున తమ పార్టీ జడ్పీటిసీలను ప్రలోభపెట్టే అవకాశం ఉన్నందున పార్టీ ఆదిష్టానం సూచన మేరకు బీఆర్ఎస్ జడ్పీటీసీలను రహస్యప్రదేశానికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**★తెరవెనుక నుంచి చక్రం తిప్పుతున్న మాజీ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి,ఆనంద్....**

కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు తాండూరు,వికారాబాద్ మాజీ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్ రెడ్డి,డా.మెతుకు ఆనంద్‌లు తెరవెనుక నుంచి చక్రం తిప్పినట్లు తెలుస్తుంది.గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటమికి మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలు కారణమని వారు భావిస్తున్నారు.దీంతో వారికి అవకాశం దొరకడంతో జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి నుంచి ఎలాగైన తప్పించాలని పావులు కదుపుతున్నారు.బీఆర్ఎస్ జడ్పీటీసీ సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మాన ప్రక్రియను వారు వెనక ఉండి నడిపించినట్లు తెలుస్తుంది.

## మాజీ ఎమ్మెల్యే పైలెట్‌ను నమ్మించి నట్టేట మోసం చేసిన కొందరు నేతలు

**మొదటిపేజీ తరువాయి...** అసెంబ్లీ ఎన్నికలు జరిగి కొన్ని నెలలు కాకముందే త్వరలో ఎంపీ ఎన్నికలు రానున్నడం తో మళ్ళీ రాజకీయాల వేడి మొదలయ్యింది. ముక్యంగా ఈ రాజకీయాల చిచ్చు బీఆర్ఎస్ పార్టీలోనే నెలకొంది. ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి జంప్ కావడంతో తాండూరు ప్రాంతానికి చెందిన వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు కూడా ఒక్కొక్కరు జంప్ అవుతున్నారు. ఈ జంప్ జలాని ల గురించి ముందే ఉహించినప్పటికిని అసెంబ్లీ ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చుట్టూ తిరుగుతూ పార్టీ కోసం ఎంతో పనిచేస్తున్నామని బిల్డప్ లు ఇచ్చి ఇప్పుడు ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీ వైపు చూడడం తో బీఆర్ఎస్ పార్టీలో కొంత కలవరం నెలకొంది. గత కొన్ని నెలల నుంచి తాండూరులోని బీఆర్ఎస్ పార్టీలో రెండు గ్రూపులు ఉండడం, ఎన్నికల ముందు పైపైన కలిసి పోయినప్పటికిని అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి గ్రూపుకు చెందిన నేతలు ఎవరు సరిగ్గా పనిచేయలేదని విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు చాలా మంది కాంగ్రెస్ పార్టీలోకి జంప్ కావడం ఉన్నవారు కూడా మోసం చేయడంతో ఓటమి చెందడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గ్రూపుకు చెందిన నేతలు అంటున్నారు. ఎమ్మెల్సీ గ్రూపుకు చెందిన నేతలు కొందరు కాంగ్రెస్ కు జంప్ కాగా త్వరలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కూడా జంప్ ఐన వెంటనే ఆయన వెంట వెళ్ళడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారు.ఏదేమైనప్పటికిని తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాను చేసిన కొన్ని తప్పిదాల మూలంగానే ఓటమి చెందాడని చాలా మంది చర్చించుకుంటున్నారు.పార్టీ కోసం పనిచేసే వారిని నమ్మకుండా చెప్పుడు మాటలు చెప్పే వారిని నమ్మి వారికి ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం తో ఎన్నికల్లో ఎవరి పార్టీ కి వారు పనిచేసుకోవడం తో బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందని చెప్పవచ్చు.ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేనివారి కి అధిక ప్రాధాన్యత ఇచ్చి కిచెన్ క్యాబినెట్ లో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగించుకొని అందనంత మేరకు దోచుకపోయారని చెప్పవచ్చు.పైలెట్ చుట్టూ కొందరు పోకిరి గ్యాంగ్ గా తయారై వారి ఆగడాలు మితిమీరి పోవడం తో ప్రజల్లో భయాందోళనమైన భయం ఏర్పడి మునుముందు పైలెట్ గెలిస్తే అరాచకాలు పెరిగిపోతాయని కొందరు తప్పుడు ప్రచారం చేయడంతో ఆ ప్రచారం వ్యాపారవర్గాల్లో బాగా పాతుకుపోయింది. ఎమ్మెల్సీ వర్గానికి చెందిన కొందరు నేతలు పగలు, రాత్రి అనక రోహిత్ రెడ్డి ఇంటి దగ్గరే ఉంటూ ఆయన చుట్టూ తిరుగుతూనే నట్టేట్ట మోసం చేసారని చెప్పవచ్చు.అలాంటి నేతలనే రోహిత్ రెడ్డి బాగా నమ్మడం తో వారితోనే పైలెట్ మిసపోయారని పలువురు చర్చించుకుంటున్నారు.మొదటి నుంచి రోహిత్ రెడ్డికి నమ్మిన వారిని మోసం చేయడం,మోసం చేసేవారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఆయనకు అలవాటుగా ఉన్నదని ఆ అలవాటే కొంప ముంచిందని రాజకీయా పరిశీలికులు భావిస్తున్నారు. తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి అధిక నిధులు రాబట్టిన సత్తా రోహిత్ రెడ్డికి ఉన్నప్పటికిని ఎన్నికల్లో మోసం చేసే మోసగాళ్లను కట్టడి చేయకుండా పెద్ద మొత్తంలో ప్రతి ప్రోగ్రాంకు అధిక డబ్బులు ఖర్చు పెట్టినప్పటికిని ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యాయి. ఇప్పటికైనా మోసం చేసే మోసగాళ్లను దూరంగా పెట్టాలని పార్టీలోని కొందరు నేతలు అంటున్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): మేడిపల్లి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ స్వప్నికుడు, తెలంగాణ రాష్టం సాదించిన నేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా 3సంవత్సరాల పాలనలో తెలంగాణాను అభివృద్ధి పథంలో నిలిపిన నాయకుడని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అధికారంలోకి వచ్చిందని.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమౌతున్నారని అన్నారు. అనంతరం అనారోగ్య కారణంగా కుడికాలు కోల్పోయిన మట్ల క్రాంతి కుమార్ భార్య రేణుక పిల్లలు లకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి మనోధైర్యం కల్పించడంతో పాటు కుటుంభం ఆర్థికంగా నిల దొక్కుకునే విధంగా చిరువ్యాపారం ప్రారంబించుకోవడానికి అవసరమైన నగదు రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పార్టీశ్రేనులు. అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన బైక్ షో రూమ్ ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## బాంకెట్ హాల్, రక్షత హీరో హొండా టూ వీలర్ షోరూం





బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 17); మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ఎక్స్ రోడ్డులో నూతన బైక్ షోరూం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి దీప ప్రజ్వలన చేసి, షో రూమ్ ను ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ చౌరస్తా విశాల మార్ట్ ఎదురు గా రక్షత హీరో హోండా షోరూం, బాంకెట్ హాల్ ల జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, ఇన్చార్జి శ్రీరాములు తోపాటు కన్వీనర్ దేవేందర్ రెడ్డి తో కలిసి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు. షోరూం యజ మాన్యం డాక్టర్ రాంప్రసాద్, ఎం ఎన్ రాజు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు రక్షత హీరో హోండా షోరూం యజమాని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే తండాల అభివృద్ధి

## ఎంపీపీ అనితవిజయ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17 )కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే తండాలు ఎంతగానో అభివృాద్ధి చెందాయని . ఎంపీపీ అనిత విజయ్ అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గిరిజన తండాల రూపురేఖల్లో మార్పు వస్తుందని అమనగల్లు మండల ఎంపీపీ అనితవిజయ్ అన్నారు. శనివారం అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ లో ఎంపీపీ నిధుల నుంచి రూ .2.10 లక్షలు కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధుల నుంచీ రూ .10 లక్షలతో మొత్తం 12.10 లక్షల తో సీసీ రోడ్డు పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనితవిజయ్ మాట్లాడుతూ తండాల్లో మరిన్ని సీసీ రోడ్లు రావడానికి కృా ఎషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్, నాయకులు పురుషోత్తం, హేమ, సోంల, వినయ్, శ్రీను, హన్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గ్లూకోజ్ బిస్కెట్లు పంపిణీ..



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి అదనపు తరగతులను హాజరయ్యే 206 మంది విద్యార్థులకు సాయంత్రం అల్పాహారంగా వీఆర్ ఫర్ యు సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు వారి ఆద్వర్యంలో మణికొండ నార్సింగి రోడ్ బిఆర్‌సి కి ఎదురుగా గల గొల్డెన్ ఓరియోల్ అపార్ట్‌మెంట్ నివాసులైన వరిష్ట నాగరికుల సంఘం వారు త లపెట్టిన మొత్తం 10 రోజుల అల్పాహార సరఫరా వ్యవస్థలో భాగంగా విద్యార్థులకు గ్లూకోజ్ బిస్కెట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్, ట్రస్టు సభ్యులు మోహన్‌కుమార్, రాజశే ఖర్, స్కూల్ టీచర్లు, ట్రస్టు తరపున అందె లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లబావిలో వ్యర్థ పదార్థాల తొలగింపుకు కృషి : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులోని గొల్లబావిలో వ్యర్థ పదార్థాలను తొలగించి బావిలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కౌన్సిలర్ ఉషారాణి తెలిపారు. బావి చుట్టూ ఇళ్లు ఉండటంతో ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ఎప్పటికప్పుడు బావిలో ఉన్న చెత్తను తీసి శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. దోమల వల్ల వ్యాపించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఇంటి వద్ద పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఇంటి చుట్టూ శుభ్రంగా ఉంటేనే మనం మంచి ఆరోగ్యంగా ఉంటామని చెత్తను శాస్త్రీయంగా నిర్మూలించకపోవడం వల్ల ఈగలు, దోమలు పుట్టి పెరిగి అంటూ వ్యాధులు వ్యాపింపజే స్తాయనాన్నారు. కావున ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత అనేది ఎల్లప్పుడు మన చేతిలోనే ఉంటుందని, ఒక వేళ మనం సరైన పరిశుభ్రతను పాటించని పక్షంలో మనం మరింత జబ్బు పడే అవకాశాలు ఉంటాయని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్‌వైజర్ లచ్చిరాం, వార్డు సూపర్‌వైజర్ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆమనగల్లులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17 )ఆమనగల్లు పట్టణంలో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు శనివారం . ఆమనగల్ బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ నాయకులు కేకును కోసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పండ్లను పంపించేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి తెలంగాణ ఆత్మగౌరవ పతాక ఎగరేసిననాయకుడు కెసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ మండల.అధ్యక్షులు అర్జున్ రావు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రమేశ్, మండల ఉపాధ్యక్షులు పరమేష్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మండల నాయకులు సతీష్, వెంకటయ్య, ప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# శివ గంగా ఆలయ కమిటి చైర్మన్‌గా అల్లె కుమార్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గకేంద్రంలోని చారిత్రక శ్రీశివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటి చైర్మన్ గా మహేశ్వరం పట్టణానికి చెందిన అల్లెకుమార్ ఎన్నికైనట్లు ఆలయ కమిటి తెలిపింది. డైరెక్టర్లుగా, ఎం. కస్తూరి. ఎం.రాకేష్ 0. శ్రీకాంత్,ఎస్. కన్నయ . ఎ. రాజేష్, ఎం. శ్రీను.కె. జగన్. ఎ. సాయిలు కె.శ్రీశైలంను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా అల్లె కుమార్ మాట్లాడు తూ రాబోయే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, ఆది వారం మహేశ్వరం అక్కన్న మాదన్నల గడకోటలో కోటమైసమ్మకు బోనాలు సమర్పించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు దాతలు, మండల ప్రజలు, అధి కారుల సహాయ సహ కారణలతో శివరాత్రి బ్రహ్మో త్సవాలు, జాతర ఘనంగా జరుపు తామని అన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అంద విద్యార్థులకు బ్రెడ్ లు, పండ్లు పంపిణీ చేశారు, శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వినోబా నగర్ లో స్ఫూర్తి జ్యోతి అనాథాశ్రమంలో అంద-విద్యార్థులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బంటి యూత్ కార్యదర్శి జెర్కోని రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో నూరు కాలాలపాటు జీవించి మరెన్నో ఉత్తమ పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాల వినోద్ ,కల్లూరి శివ, చింతకింది వీరేష్, ఖాజు మొహ్మద్, సొప్పరి కరుణాకర్, జెలెందర్, దయాచారి,మాచర్ల గిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు పుస్తకాల వితరణ

## తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి. దేవేందర్ రావు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 17); బడంగ్పేట్ లోని రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కీర్తిశేషులు పి. రాములు కీర్తిశేషులు పి. తులసి రత్నం గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి దేవేందర్రావు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను వితరణ. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జిల్లా గ్రంథాలయం ప్రాంగణంలో పోటీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు పుస్తకాల వితరణ తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి. దేవేందర్రావు ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మంచి వాతావరణంలో ఉన్న గ్రంథాలయంలో విద్యార్థులు చదువుకొని ఉద్యోగాలు పొందాలని ఉన్నత స్థాయికి చేరాలని వారు అభ్యర్థులను కోరారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల నిపుణులు గ్రూప్ 1 అధికారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా నూతన గంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పోటీ పరీక్షల అభ్యర్థులను ప్రోత్సహిస్తున్న దేవేందర్ రావు కీ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీడీఓ సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి

**● గామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఎంపీడీఓ ● ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రవీందర్ గౌడ్**



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): తాండూరు ఎంపీడీఓగా సుదర్శన్ రెడ్డి అందించిన సేవలు మరువలేనివని, గ్రామాల అభివృద్ధికి రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి జిల్లాలోనే ఉత్తమ ఎంపీడీఓగా గుర్తింపు పొందాడని పలువురు నేతలు అన్నారు. శనివారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన ఎంపీ సుదర్శన్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు సమావేశంతో పాటు నూతనంగా వచ్చిన ఎంపీడీఓ విశ్వప్రసాద్కు స్వాగత సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్, తాండూరు వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రామ్ రెడ్డి, పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ నిరంతరం గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కష్టపడి పనిచేసి గుర్తింపు పొందారని కొనియాడారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు పలు శాఖ అధికారులు మాట్లాడుతూ ఎంపీడీఓ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని కిందిస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ వారితో కలి పనిచేసి జిల్లాలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. పనిచేసే వ్యక్తి సుదర్శన్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో పలువురు అధికారులు ఎంపీడీఓ ద్వారానే ఎన్నో పనులు నె ర్చుకున్నామని అన్నారు. నూతనంగా వచ్చిన ఎంపీడీఓ విశ్వప్రసాద్ కూడా



సుదర్శన్ రెడ్డికి ఎలా సహకరించామో అదేవిధంగా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మాజీ ఎంపీపీ రాంలింగారెడ్డి, వైస్ ఎంపీపీ రాజప్ప గౌడ్, ఎంపీటీసీలు రాజ్ కుమార్, శివకుమార్, శాంతుకుమార్, మాజీ సర్పంచులు రాములు, సాయిలు, నరేందర్ రెడ్డి, పద్మమ్మ, కోఆప్షన్ సభ్యులు శంషోద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, ఎంపీఓ రతన్ సింగ్, ఆర్ఐలు రాజారెడ్డి, బాలరాజ్, . పలుశాఖల అధికారులు, పలువురు నేతలు ఎంపీడీఓ సుదర్శన్ రెడ్డితో పాటు విశ్వప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.



## తాండూరులో ఘనంగా కేసీఆర్ బర్త్ డే వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నేతలు**

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం నాడు తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రి ఐన విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఈ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విఠల్ రెడ్డి పలువురు నేతలతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారునిగా ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి దిశగా తెలంగాణ ను ముందుకు తీసుకెళ్లారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు:విఠల్ రెడ్డి, రాజు గౌడ్, శ్రీనివాస్ చారి,నర్సింహులు,నర్సిరెడ్డి,శ్రీనివాస్ యాదవ్,దీప నర్సింహులు,వెంకట్ రెడ్డి, చెన్ బసయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

## అంతారంలో అక్రమ నిర్మాణంపై
# డీఎల్పీఓ శంకర్ నాయక్ విచారణ

**● గామంలోకి వెళ్లే తాగునీటి పైపుపైనే మెట్ల నిర్మాణం ● తాగు ునీటి పైపులైన్ పై నిర్మించిన పలు ఇండ్లను పరిశీలిన ● ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవు ● డీఎల్పీఓ శంకర్ నాయక్**

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): తాండూరు మండలం అంతారం గ్రామంలోని ఎత్తరి కృష్ణయ్య అనే వ్యక్తి గ్రామ కంఠ స్థలంలో నుంచి గ్రామానికి సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్ పైన ఇంటి మెట్ల నిర్మాణంతో పాటు పైపులైన్ పక్కనే మరుగుదొడ్డి కోసం దించిన రింగులు తొలగించాలని గ్రామస్తులతో పాటు -ఎంపీటీసీ, పలువురు పెద్దలు జిల్లా కలెక్టర్ తోపాటు డీపీఓ, ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో జిల్లా అధికారులు స్పందించారు. శనివారం తాండూరు డివిజన్ డీఎల్పీ శంకర్ నాయక్, ఎంపీఓ రతన్ సింగ్, పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్తో కలిసి తాగునీటి పైపులైన్ పైన ఇంటి మెట్లతో పాటు పైపులైన్ పక్కన మరుగుదొడ్డి రింగులు దించిన విషయాన్ని స్థానిక కారోబార్లో అడిగి తెలుసుకున్నారు. వాస్తవంగా పైపులైన్ పైనుంచే అక్రమ నిర్మాణం జరిగిందని డీఎల్పీఓ శంకర్ నాయక్ గుర్తించారు.



ఎందుకు అక్రమ నిర్మాణం చేపడితే చర్యలు తీసుకోలేదని పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ పై మండిపడ్డారు. అదేవిధంగా పైపులైన్ పైనే మరో రెండు ఇండ్లు వారు కూడా కంపౌండ్ నిర్మించారని, కొందరు డీఎల్పీఓ దృష్టికి తీసుకరావడంతో వాటిని కూడా పరిశీలించారు. అంతేకాకుండా అంబేద్కర్ చౌక్ వరకు రోడ్డుకు ఉన్న మోరీలపైన నిర్మాణంతో పాటు పైపులైన్ ఎవరెవరు అక్రమాలకు పాల్పడ్డారని గ్రామస్తులతో కలిసి డీఎల్పీఓ పూర్తి వివరాలు సేకరించారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ జీవరత్నం, ఎంపీటీసీ శాంతు, గ్రామస్తులు అక్రమంగా తాగునీటి పైపులైన్ పైన మెట్లు ఏర్పాటు చేయడం సరికాదని పూర్తిగా తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. మరోవైపు గ్రామస్తులతో కలిసి డీఎల్పీఓ పంచాయతీ కార్యాలయంలో చర్చించారు. గ్రామంలో అందరు కలిసి మెలిసి ఉండాలని సూచించారు. తాగునీటి పైపులైన్ పైన నిర్మాణాలు అక్రమమే అయినప్పటికీ గ్రామస్తులు కృష్ణయ్య వేసిన మెట్లను వదిలి కంపౌండ్ నిర్మించిన వాటిని తొలగించి. ప్రజల అవసరాలకు వాడుకునే విధంగా చర్యలు చేపట్టారు. మెట్ల పక్కనున్న రాతి గోడను డీఎల్పీఓ దగ్గరుండి తొలగింపు చేయించారు.

అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ తో ఇలాంటి అక్రమాలు జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాజీ సర్పంచ్ రాములు, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## కుల్కచర్ల మండల నూతన ఎస్ఐగా అన్వేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ..



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17):కుల్కచర్ల మండలం నూతన ఎస్ఐ గా అన్వేష్ రెడ్డి శనివారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన రాసుల శ్రీశైలం బంట్వారం మండలంకు బదిలీపై వెళ్లగా వికారాబాద్ పట్టణ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అన్వేష్ రెడ్డి కుల్కచర్లకు బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది సన్మానం చేయడం జరిగింది. నూతన ఎస్ఐ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రత పరిరక్షణలో రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యశీల రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఖాజా, కానిస్టేబుల్స్ అంజి, శ్రీనివాస్,పోలీసు సిబ్బంది ప్రవీణ్ కుమార్ రెడ్డి,శేఖర్,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17):కుల్కచర్ల మండలంలో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అన్వేష్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్, బిమ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలో శాంతి భద్రత పరిరక్షణలో మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు బాలకృష్ణ, రమేష్, రమేష్, బాను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి టౌన్‌షిప్‌లో
# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17) : దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చి, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఘణత మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ పితామహుడు కేసీఆర్ అని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి కొనియాడారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్‌లోని ఆక్సిజన్ పార్కులో శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు, స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు ఆధ్వర్యంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి, పారిశుధ్య కార్మికులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, మందులు పంపిణీ చేశారు. అంతకు ముందు పార్కులో మొక్కను నాటి నీళ్లు పోశారు. ఈ మేరకు 108 సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. నేడు తెలంగాణ సమాజం తెలంగాణ బాపుగా కనియాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్



చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, శానీటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి, టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జడ్పి చైర్మన్‌ను గద్దె దించడం మీ తరం కాదు

**మత్స్యశాఖ మాజీ చైర్మన్ నక్కల బందయ్య**



కోటపల్లి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి17): హ్యాట్రిక్ చైర్ పర్సన్ ను పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గద్దె దించడం మీ తరం కాదని కోటిపల్లి మండల మాజీ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు నక్కల బందయ్య అన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గారి కొనసాగుతున్న పట్నం సునీత మహేందర్ రెడ్డి ని హ్యాట్రిక్ చైర్మన్ గా చేయడం కోసం అన్ని మండలాలలో జడ్పిటిసి లను గెలిపించడం జరిగిందని వీరి సొంత బలముతో గెలవలేదని ఈ విషయాన్ని అందరూ గమనించాలని ఆయన పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎన్ని కుతంత్రాలు పడిన జడ్పీ చైర్మన్గా సునీత మహేందర్ రెడ్డి కొనసాగడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు అధిరోహించేందుకు ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధి కోసం పోరాడే ఏకైక వ్యక్తి జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి ఉంటారని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వీరికి ప్రజలు బుద్ధి చెప్పినా మారడం లేదని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గగెలవడం ఖాయమని సునీత మహేందర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని ఆయన ధీమ వ్యక్తం చేశారు.

## మహిళలు రాజకీయరంగాల్లో శక్తివంతంగా ఎదగాలి

### జిల్లా కార్యదర్శిగా ముత్యాల పుష్పమ్మ



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 17) ఃమహిళలు రాజకీయరంగాల్లో శక్తివంతంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు జయమ్మ అన్నారు. మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన ముత్యాల పుష్పమ్మను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకుని శనివారం నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళలు మహారాణులు కావాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. రాజకీయాల్లో అద్భుతాలు సృష్టించి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పామెన జ్యోతిబీంభరత్ తదితరులు ఉన్నారు.

## ఏసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వర రావు




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 17); మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా సి. ఉమామహేశ్వర రావు బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీ లో భాగంగా ఇది వరకు ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ నాగర్ కర్నూల్ జిల్లాకు ట్రాన్స్ఫర్ చేశారు. తన స్థానంలో ఉమామహేశ్వరరావు నియమిస్తూ ఉత్తరాలు జారేయ్యాయి. బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.... సాంకేతికతను ఉపయోగించి క్రైమ్ రేటును తగ్గిస్తామని ఆయన వెల్లడించారు. శుక్రవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. మహేశ్వరం సి ఐ, ఎస్ ఐ లు బాలాపూర్ పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు ఏసిపి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంఎంసి నూతన కమిషనర్ చంద్రశేఖర్‌ను కలిసిన ప్రజా ప్రతినిధులు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 17); తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన మున్సిపల్ కమిషనర్ల బదిలీలలో భాగంగా మీర్ పేట్ కమిషనర్ గా చంద్రశేఖర్ శనివారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక కార్పొరేటర్లు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు సిద్ధాల లార్డ్స్ బీరప్ప, ఉయ్యాల నవీన్ గౌడ్, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, లార్డ్స్ శ్రీనివాసరెడ్డి దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ పీజీ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న ఒక బహుళ అంతస్తు భవనం ఐదవ అంతస్తు నుంచి పక్కనే ఉన్న రేకుల ఇంటిపై ఇటుక రాళ్లు పడ్డాయి. ఆ సమయంలో ఇంట్లో భార్యభర్తలు వారి పిల్లలు టీవీ చూస్తూ కూర్చున్నారు. ఒక్క సారిగా ఇంటికే రాళ్లు ఇంటి పైకప్పు పడటంతో రేగులు పగిలి ఇంట్లో ఉన్న ఇద్దరు పిల్లలు, భార్యభర్తలపై పడటంతో అందులోని ముగ్గురికి తలకు గాయాలయ్యాయని ఒక చిన్నారికి కాలు విరిగిందని అందులో ఉన్నవారు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే స్థానిక ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లగొప్పుల హరీష్‌గౌడ్, బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ భవన నిర్మాణానికి ఎలాంటి రక్షణ నిబంధనలు తీసుకోలేదని, బీజేఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి ఇలాంటి నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో బాధితులను సదరు నిర్మాణదారుడు ఆదుకోవాలని తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీకేక్ ఏర్పాటు చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు సురసాని రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు తాండ్ర ఇందిరా దేవేందర్, కాకి రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జంగయ్య ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొట్టి ఆనంద్, సామ ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, కార్యాలయ కార్యదర్శి బర్కం వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, దేశం కృష్ణారెడ్డి, దేశం మోహన్ రెడ్డి, ప్రశాంత్ చారి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): మహేశ్వరం మండల స్థాయిలో జరిగినటువంటి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుమ్మలూరుకి చెందిన ఆకనపల్లి.పల్లని మండలం స్థాయిలో రెండవ స్థానం సాధించి, రంగారెడ్డి జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ టాలెంట్ టెస్ట్ కి అర్హత సాధించింది.ఫిబ్రవరి 28 న జరగబోయే జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని మహేశ్వరం మండల కేంద్రంలో అన్ని గ్రామాల పాఠశాల విద్యార్థులకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని నిర్వహించడం జరిగింది.తుమ్మలూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రమౌళి పాఠశాల ఉపాధ్యాయులు ఈ సైన్స్ టెస్ట్ లో ఎంపిక అయినా పల్లవిని అభినందించటం జరిగింది.అలాగే గ్రామ పెద్దలు కూడా సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఎంపిక అయినా పల్లవిని మరియు ఇలాంటి ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణులు అయ్యేలా ప్రోత్సహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులని అభినందిస్తూ జిల్లా స్థాయిలో జరిగే టెస్ట్ లో కూడా ఉత్తమ కనబరిచి మన గ్రామానికి, పాఠశాలకి పేరు తేవాలని,దానికోసం గ్రామం తరుపున అన్ని సహాయ సహకారాలుంటాయని తెలిపారు.

## బడంగ్‌పేట్ కార్పోరేషన్ కార్యాలయంలో సాధారణ సమావేశం

### వివిధ డివిజన్లకు నిధులు కేటాయింపు



బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంలో సాధారణ సమావేశంలో అధ్యక్షత మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి వహించారు. మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ... ఈ సమావేశంలో వివిధ డివిజన్ల కు కేటాయించిన నిధులను మేనేజర్ నగేష్ బాబు సమావేశంలో ప్రవేశ పెట్టగా సమావేశంలో ఉన్న ప్రజాప్రతినిధులు అందరూ ఆమోదం తెలిపారు. నూతనంగా కార్పొరేషన్ కమిషనర్ జి. రఘుకు ప్రజా ప్రతినిధులు కలిసి డిప్యూటీ మేయర్, మేయర్ మాత్మగాంధీ చిత్ర పటాని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ జి. రఘు, కార్పొరేటర్లు,01 నుండి 32 వ ప్రజాప్రతినిధులు కో ఆప్షన్ సభ్యులు, అధికారులు కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ చేసి ఓ యువకుడి ప్రాణాలు కాపాడిన ఎస్సై



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): సిపిఆర్ చేసి యువకుడి ప్రాణాలు కాపాడిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం సాయంత్రం ఇబ్రహీంపట్నంలో రాయపోల్ రోడ్డు సమీపంలో ఎస్సై మై బల్లి తో పాటు పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పక్కనే బహిర్ భూముల్లో చెట్టుకు ఉరివేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం ఇవ్వడంతో. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి చేతి పట్టుకొని పరిశీలించగా ప్రాణాలతో ఉన్నట్లు గమనించి తక్షణమే వ్యక్తిని చెట్టు నుండి కిందికి దింపి సిపిఆర్ చేయగా వ్యక్తి ప్రాణాలతో బయటపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి పశ్చిమ బెంగాల్ కు చెందిన సంతోష్ ముఖర్జీగా గుర్తించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఎస్సై మైబెల్లి తో పాటు, కానిస్టేబుల్స్ ను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

## మద్యం బాటిళ్ల పారబోత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17 ) ఆమనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇటీవల జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో పట్టుబడిన మద్యం బాటిల్లను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుదూర ప్రాంతంలో పారబోసినట్లు ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నమోదు అయిన ఎక్సయిజ్ కేసు లలో సి ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్ అందిన కారణంగా డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టుబడిన బీర్ బాటిళ్లు ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రజనీకాంత్ . పోలీస్ సిబ్బందిఉన్నారు.

## నేడు యాచారం... ఎమ్మెల్యే మల్ రెడ్డి రాక

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 17): నేడు యాచారం మండల పరిధిలో తక్కల్లపల్లి తండా గ్రామపంచాయతీ సమీపంలో సెయింట్ గ్రీ గొరియస్ బాలగ్రామ్ వార్షికోత్సవం కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పార్టీ కార్యకర్తలు. నాయకులు. అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## దేవాలయ ప్రాంగణంలో బోరు మోటరు ప్రారంభం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 17) : మండల పరిదిలోని చౌదరిపల్లి గ్రామంలోని శనివారం శివాలయం ఆలయ ప్రాంగణంలో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దాహార్తిని తీర్చడానికి,పెద్ద కుంట వ్యవసాయ క్షేత్రానికి చెందిన దాతలు వెంకట భూషణం, రామకృష్ణలు బోరు వేసి మోటరు బిగించడానికి దాదాపు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. గ్రామ నాయకులతో కలిసి బోరు మోటరుకు పూజా కార్యక్రమంలో నిర్వహించి బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ బీస శ్రీనివాసరెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ తడిసిన భూపాల్ రెడ్డి, ఎంపిటిసి పెంటమ్మ కుమారుడు రామస్వామి, మాజీ సర్పంచ్ బాలమైసయ్య, మాజీ వార్డ్ మెంబర్ తూర్పుశ్రీను, స్కూల్ చైర్మన్ దుడ్డు మల్లయ్య, జైశ్రీరామ్ సేవా సమితి సభ్యులు వడ్ల సత్యం, ఆచారి, రవి కిరణ్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, టీచర్ కృష్ణారెడ్డి, బాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకటయ్య, అంజిరెడ్డి, వడ్డే కృష్ణయ్య, శివ స్వాములు సత్యనారాయణ, మల్లేష్, జాజాల నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టే నైతిక హక్కు మీకెక్కడిది?

● జిల్లా ప్రజల విశ్వాసం పొందిన నాయకురాలు సునీతారెడ్డి ● మాజీ ఎమ్మెల్యేల ప్రోద్బలంతోనే జడ్పిటీసీలు సంతకాలు ● ప్రమోదీని రెడ్డి ఏ పార్టీలో గెలిచి ఎక్కడ ఉన్నారు? ● తాండూరులో కాంగ్రెస్ నేతల ధ్వజం



తాండూరు,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి17)ఃఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజల విశ్వాసాన్ని పొంది హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ గా కొనసాగుతున్న పట్నం సునీతారెడ్డి పై అవిశ్వాసం పెట్టె నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. జడ్పి చైర్ పర్సన్ పై బీఆర్ఎస్ జడ్పిటీసీలు శనివారం అవిశ్వాసం పెట్టడాన్ని బషీరాబాద్ జడ్పిటీసీ శ్రీనివాస్ రెడ్డి, తాండూరు మాజీ జడ్పిటీసీ, డీసీసీబీ డైరెక్టర్ రవిగౌడ్, బషీరాబాద్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తాండూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ తదితరులు విలేకర్లతో మాట్లాడారు. పట్నం కుటుంబం పదేళ్ల కిందట టీడీపీలో ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ అడ్రస్ లేదని అన్నారు. మహేంధర్ రెడ్డి కుటుంబం బీఆర్ఎస్‌లో చేరాక ఆ పార్టీ బలోపేతం అయ్యిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పార్టీలో పట్నం కుటుంబం మాజీ ఎమ్మెల్యేలతో అనేక అవమానాలకు గురయ్యారని, అయినా ప్రజల కోసం వాళ్ళు బాధలు భరించారని చెప్పారు. మర్పల్లిలో సునీతారెడ్డి వాహనంపై సొంత పార్టీ ఎమ్మెల్యే దాడి చేసిన బీఆర్ఎస్ అధిష్టానం పట్టించుకోలేదని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు సునీతారెడ్డి కాంగ్రెసులో చేరారని స్పష్టం చేశారు. మహేంధర్ రెడ్డి ఫ్యామిలీ ప్రజా బలం ఉన్న నాయకులని, వాళ్ళ మద్దతు ఉంటే గెలుస్తారని, లేకుంటే ఒడిపోతారని మొన్న జరిగిన ఎన్నికల్లో తెలిపోయిందని వెల్లడించారు. తమను ఓడించారని అక్కసుతోనే మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జడ్పిటీసీలపై ఒత్తిడి తీసుకువచ్చి అవిశ్వసం పెట్టించారని ఆరోపించారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెసులో గెలిచి రాజీనామా చేయకుండా బీఆర్ఎస్ లో చేరారని, వాళ్ళ తల్లి వికారాబాద్ జడ్పిటీసీ కాంగ్రెస్ లో గెలిచి నేడు బీఆర్ఎస్ లో ఎలా కొనసాగుతున్నారని కాంగ్రెస్ నాయకులు నిలదీశారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా సునీతారెడ్డి సమర్థవంతగా అవిశ్వాసాన్ని ఎదురుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డే హనుమంతు, గిరిజన నాయకులు బన్సీలాల్ ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17) : ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. ఈ మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలతో పాటు అధికారులు, మేడ్చల్ నియోజవర్గం, ఉప్పల్ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కేక్‌లు కట్ చేసి, శాలువాలతో, గజమాలలతో సత్కరించారు. నివాసంలో ఏర్పాటు చేసిన రక్త ధాన శిభిరంలో ఎంఎస్ఆర్ యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు రక్తధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిదులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఎంపీడీఓకు ముదిరాజ్ సంఘం ఘన సన్మానం...



పెద్దేముల్,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి17)ఃపెద్దేముల్ మండలంలో గత మూడు సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ బండి లక్ష్మప్ప కు ముదిరాజ్ సంఘం తరపున జిల్లా ముదిరాజ్ సంఘం యూత్ ప్రసిడెంట్ లొంకా నర్సిములు, పెద్దేముల్ మండల యువ విభాగం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లొంకా రాములు, మరియు పెద్దేముల్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లింగంపల్లి మల్లేశం లు శాలువాలు పూల దండలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా లొంకా నర్సిములు మాట్లాడుతూ...... మండలానికి ఎంపీడీఓ ఎన్నో సేవలు చేశారు అని, అందరితో కలివిడిగా ఉంటూ మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాడు అని కొనియాడారు. అలాంటి లక్ష్మప్ప సార్ మన మండలాన్ని విడిచి వెళ్లడం చాలా బాధా కరం అని, ఉద్యోగంలో స్థాన చెలనాలు అనేది సహజం అని, మళ్ళీ ఎంపీడీఓ గా త్వరగా లక్ష్మప్ప సార్ తిరిగి రావాలని భగవంతుడు ఎంపీడీఓ లక్ష్మప్ప కు ఆయరారోగ్యా లు ప్రసాధించాలని కోరారు.

## మంబాపూర్ గ్రామంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



పెద్దేముల్,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి17)ఃతెలంగాణ బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు రైతు బంధావుడు అని మంబాపూర్ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ తెలిపారు.శనివారం మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, మారేపల్లి తాండ మాజీ సర్పంచ్ పాండు నాయక్, బిఆర్ఎస్ పార్టీ నేతలు ఇబ్రహీం, నాగేందర్, అనంతయ్య లు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్లాడు అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారుతి, గోపాల్ రెడ్డి, రత్నయ్య, ఏసు, బాలప్ప, సెజాద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవుల కోసం పార్టీలు మారే నాయకులను నమ్మొద్దు

ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): పదవులు, స్వలాభం కోసం పార్టీలు మారే నాయకులను ప్రజలు నమ్మొద్దని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ. గుల్షన్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌లో ఉన్న మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సునితామహేందర్‌రెడ్డి పదవులు, స్వలాభం కోసం పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు, ఆరోపణలు చేయడం జరిగిందని, కష్టపడి పని చేసే సామాన్య కార్యకర్తలు అప్పట్లో ఘర్షణలకు దిగిన సంఘటనలు ఉన్నాయన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు, పదవుల కోసం పార్టీలు మారితే సామాన్య కార్యకర్తల పరిస్థితి ఏంటనీ ప్రశ్నించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలు తమకు సముచిత స్థానం దక్కుతుందని భావించినా.. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరడటంతో అయోమయ స్థితికి దారి తీస్తుందన్నారు. నాయకులు బాగానే ఉంటారు కానీ, పార్టీల కోసం ఘర్షణలకు పాల్పడేది సామాన్య కార్యకర్తలే అన్నారు. రాబోయే ఎన్నికల్లో అలాంటి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

## నారపల్లిలో ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17) : పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో శనివారం బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి కేక్ కట్ చేసి జన్మదినం వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు అబ్బవతి నరసింహ, బద్దం జగన్ మోహన్ రెడ్డి, మోట్లుపల్లి శ్రీనివాస్, సుర్వి శ్రీనివాస్, భైరా ఐలయ్య, పంగా అయోధ్య, మందాడి నరేందర్ రెడ్డి, అజయ్, పరుశురాం, కొమ్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రామారావు, పాండు, లక్ష్మణ్, ప్రవీణ్, నజీర్, ఉపేందర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో ట్రేడ్ లైసెన్స్ లేదంటూ వైన్స్‌కు తాళం వేసిన మున్సిపాలిటీ అధికారులు




ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17) : వ్యాపార సముదాయాల యజమానులు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని పోచారం మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి హెచ్చరించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని మున్సిపాలిటీ కమిషనర్ వేమన్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న ఎస్‌విడి వైన్స్‌తో పాటు మరో రెండు షాపులను శనివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాపుల యజమానులు తప్పని సరిగా లైసెన్స్‌లు తీసుకోవాలని, లేదంటే మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్చలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాయి చేజ, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః నియోజకవర్గ పరిధిలోని గ్రామాల అభివృద్యే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎనికెపల్లి, చెంచుపల్లి గ్రామాలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నూతన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పరిగి నియోజక వర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో జనాభా ప్రతిపాదికన 5-10 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలుపుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎంపిటిసి సురేందర్, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, పెంటయ్య, ఎంపీటీసీలు ఆరిఫ్ ఖాన్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, కండ్లపల్లి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు అజీమ్ పటేల్, మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఉపసర్పంచ్ లు సీతారాములు, నరేందర్, దళిత బహుజన నాయకులు అనంతయ్య, వీరేష్, శంకర్, మండల మహిళా నాయకురాలు బాలామణి ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః వికారాబాద్ మునిసిపల్ లోని కొత్తగడిలో గల సమీకృత బాలికల హాస్టల్లో గత కొద్దిరోజుల క్రితం హాస్టల్లో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీ కార్యక్రమంలో పదవతరగతి బాలికలకు రానున్న పరీక్షల నిమిత్తం మంచి ఉత్తీర్ణత సాధించాలని ఉద్దేశంతో హాస్టల్ ప్రిన్సిపాల్ కోరిక మేరకు 36 మంది పేద పదవ తరగతి బాలికలకు (ఆల్ ఇన్ వన్)గైడ్ స్టడీ మెటీరియల్ను సహృదయం తో తన సొంత డబ్బులతో ప్రతి ఒక్క విద్యార్థినికి వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం. ప్రసాద్ కుమార్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లానని వారు పెద్ద మనసుతో హాస్టల్లో మౌలిక సదుపాయాల సంబంధించిన ఎలాంటి విషయం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారని అదేవిధంగా ప్రిన్సిపల్ విజ్ఞప్తి మేరకు పేద విద్యార్థినిల చదువు కోసం వారు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, యాదగిరి, జంగయ్య, రాజు, శేఖర్, మౌలానా, ప్రవీణ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేశారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య,రైతు సమితి మాజీ మండల అధ్యక్షుడు సీతగారి లచ్చయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,చంద్రమౌళి,యాత్రాగౌడ్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారం గ్రామ అభివృద్ధికి కృషి

## - 45 లక్షల నిధులతో సిసి రోడ్లు ప్రారంభం - ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 17): యాచారం గ్రామ అభివృఎద్ధికి నిరంతరం కృఎషి చేస్తున్నానని ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. శనివారం అనంతరం ఆమె మాట్లాడుతూ యాచారంలో 45 లక్షల నిధులతో సిసి రోడ్లు పనులు ప్రారంభించారు. ప్రతి వీధిలో రోడ్లు నిర్మాణ పనులు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి గ్రామపంచాయతీని ప్రతి వార్డుల్లో సిసి రోడ్లు వేసి అభివృఎద్ధి దశలో తీసుకెళ్తున్నానని ఆమె తెలిపారు. అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈ ఉస్మాన్. సెక్రటరీ తిరుపతయ్య. తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ అంతర్ జిల్లా దొంగ

**- తాళ్లం వేసిన ఇళ్లు అతని టార్గెట్ -వట్టిమీనపల్లి గ్రామంలో పట్టుబడ్డ నేరస్తుడు అంజనేయులు**

**-తరుచూ దొంగతనాలకు పాల్పడిన ఆంజనేయులుపై 42 కేసులు నమోదు -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః తాళం వేసిన ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని తరుచూ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగని పట్టుకున్నట్లు జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమామిడి గేటు దగ్గర మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, సిసి ఎస్ సిబ్బంది మరియు నవాబ్ పేట్ ఎస్ఐ భరత్ భూషణ్ మరియు సిబ్బంది ఈ నెల శనివారం వాహనాల తనిఖీలు చెస్తుండగా యూనికాన్ బైక్‌పై వాహనదారుడు పోలీస్ అధికారులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అతనిపై అనుమానం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద వున్న బ్యాగ్ ను తనిఖీ చేయగా అట్టి బ్యాగ్ లో బంగారం, వెండి ఆభరణాలు లబ్యమయ్యాయని తెలిపారు. అతను ఆంజనేయులు తండ్రి పేరు దుర్గయ్య అని కరక్కాయల గూడెం గ్రామం, హుజూర్ నగర్ మండలం, సూర్యాపేట జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా రాత్రి వట్టిమినేపల్లి గ్రామంలో ఒక ఇంటిలో రెండు బీరువాలను విరగ్గొట్టి అందులో గల బంగారు మరియు వెండి ఆభరణాలు మరియు 60 వేల రూపాయల నగదును దొంగిలించినట్లు గుర్తించారు. గత సంవత్సరం నవంబర్‌లో వికారాబాద్ పట్టణం అస్సాం బేకరీ దగ్గర తాళ్ళం వేసిన ఇంటిలో కబోర్డ్ లో ఉన్న వెండి మరియు బంగారం ఆభరణాలను దొంగలించిరన్నారు. ఇటీవల కాలంలోనే అతనిపై కోదాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 చోట్ల దొంగతనలు చేశాడన్నారు. నేరస్థుడు తాళం వేసిన ఇండ్లనే లక్ష్యం గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. నేరస్థుడు ఇప్పటి వరకు నల్గొండ జిల్లాలో 25 కేసులు, ఖమ్మం జిల్లాలో 4 కేసులు, వరంగల్ జిల్లాలో 4 కేసులు, సిద్ధిపేట జిల్లాలో 2 కేసులు మరియు సంగారెడ్డి జిల్లాలో 1 కేసు మొత్తం (36) దొంగతనం కేసులలో జైలుకు వెళ్ళి వచ్చినాడన్నారు. ప్రస్తుతం నేరస్థున్ని నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, కోదాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 04 కేసులలో ఆరెస్ట్ చేయడం జరుగుతుంది. వివిధ జిల్లాలలో ఉన్న కేసులతో పాటుగా ఈ 06 కేసులను కలుపుకొని మొత్తం నేరస్థుని పైన 42 కేసులు నమోదు కావడ జరిగిందన్నారు. నేరస్థుని నుండి ఒక రాయల్ ఎన్ఫీల్డ్, గ్లామర్, యూనికాన్, గ్లామర్ వాహనాలు స్వాదీనం చేసుకున్నట్లు అదేవిధంగా అతను చోరీ చేసిన 30.03 తులాల బంగారం, 1.40 కేజీలో వెండిని స్వాదీనం చేసుకున్నటుల తెలిపారు. ఈ కేసును త్వరతగతిన ఛేదించిన మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, సిసిఎస్ సిబ్బంది మరియు నవాబ్ పేట్ ఎస్ఐ భరత్ భూషణ్ మరియు సిబ్బంది ని అబినందించారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : చైర్మన్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17): మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ తెలిపారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ మధుమోహన్ అధ్యక్షతన సాధరణ సమావేశం నిర్వహించారు.మున్సిపల్‌లోని రావిరాల, సర్దార్ నగర్, మంఖాల్ ,తుక్కుగూడ మొత్తం 15 వార్డులకు సీసీ రోడ్డు ,అండర్ డ్రైనేజీ, విద్యుత్ దీపాల నిర్వహణకు, సానిటేషన్,మంచి నీటి సరాఫరా , అభివృద్ధి పనులకు 3 కోట్ల 18 లక్షల రూపాయాలను కేటాయిస్తు కౌన్సిల్ సభ్యులు అమోదించారు.మున్సిపాలిటీ పరిధిలోని రెడ్ మిక్స్‌ఫ్లాంట్‌ను పర్యావరణ పరిరక్షణ గురించి తొలగించుటకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు ,చెరువులు ఆక్రమణకు గురి కాకుండా ఎఫ్‌టిఎల్ హద్దులు ఏర్పాటు చేయుటకు ఇరిగేషన్,రెవిన్యూ డిపార్టమెంట్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్‌గౌడ్, రాగనమోని మౌనిక మహేందర్,కొప్పుల పద్మశివయ్యగౌడ్,బూడిద తేజస్వీణీ శ్రీకాంత్ గౌడ్,బాకీ విలాస్,బరిగెల హేమలత రాజుగౌడ్,బాదావత్ రవినాయక్,రెడ్డిగళ్ల సుమన్,జపాల భవాన సుధాకర్,సప్పిడి లావణ్యరాజు,రాజమోని రాజు,కమీషనర్ బి వెంకట్‌రాం,ఏఈ భార్గవ్ రె డ్డి, చక్రపాణీ, తదితరులు పాల్గొన్నారు.

# "పట్నం" ఇంటా సందడి...

**-సునితమ్మకు వెల్లువలా ప్రజా మద్దతు -పట్నం ఫ్యామిలీ వెనకే తామంతా అంటున్న నేతలు**

**-జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలి వస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**

**-ఎంపీగా పోటీ చేస్తే పార్టీలకు అతీతంగా మద్దతిస్తామని భరోసా ఇస్తున్న నాయకులు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి17)ఃకాంగ్రెస్ పార్టీలో చేరిన జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా మహేంధర్ రెడ్డికి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రజా, రాజకీయ నేతల మద్దతు వెల్లువలా లభిస్తుంది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు టీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, కులసంఘాలు, మాత సంఘాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి తమ మద్దతు ప్రకటిస్తున్నారు. మారు మూల గ్రామాల నుంచి పొద్దు పొడవక ముందు నుంచి రాత్రి 10 గంటల వరకు వరదల హైదరాబాద్ లోని ఇంటికి చెరుకొని సునితమ్మను, ఎమ్మెల్సీ మహేంధర్ రెడ్డి, యువ నాయకుడు రినీష్ రెడ్డిని కలుస్తున్నారు. ఓ వైపు కార్యకర్తలను కలుస్తూనే, మరోవైపు కార్యకర్తల ఇళ్లలో జరిగి ప్రతి శుభకార్యానికి హాజరవుతున్నారు. శనివారం పరిగి వెళ్లిన సునితమ్మకు మార్గ మధ్యలో కారు కార్యకర్తలు కనిపిస్తే కారు ఆపి వారిని పలకరిస్తున్నారు. హోదాను లెక్కచేయకుండా జనాల్లో కలిసిపోతూ సాధారణ నాయకురాలుగా ఉండడం సునితమ్మ నైజం. కార్యకర్తలు అందరూ మీ వెంటే మేమంతా అంటూ నినదిస్తున్నారు. వికారాబాద్, తాండూరు, పరిగి, చేవెళ్ల, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గా నుంచి వచ్చే కార్యకర్తలతో పట్నం ఇంటా నిత్యం సందడి నెలకొంది.

# కాంగ్రెస్‌లో చేరిన పట్నం బీఆర్ఎస్ కౌన్సిలర్లు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో 24వ వార్డుకు చెందిన జర్కోని బాలరాజ్ గతంలో బీఆర్ఎస్ పార్టీలో కొనసాగగా, 10వ వార్డ్ కు చెందిన పంది శంకర్ గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి రాజకీయ లబ్ధి కోసం ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరారు, అయితే మొన్న జరిగిన ఇబ్రహీంపట్నం అవిశ్వాసం తీర్మానం కోసం ఇటీవల స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఈ ఇద్దరు కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పుకొని తీర్థం వుచ్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శ్రమించి తిరిగి అవిశ్వాసంలో కాంగ్రెస్ చైర్మన్ పదవి దక్కించుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ (మామ), చైర్మన్ కప్పరి స్రవంతి చందు, బర్ల మంగా జగదీశ్వర్, ఆకుల మమత ఆనంద్, నీళ్ల భాను, ఫెరోస్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ అనురాధ రమేష్ అధ్యక్షతన ఎంపీడీఓ లక్ష్మప్పకు సన్మానం

**కన్నీటి పర్యంతమైన ఎంపీపీ అనురాధ రమేష్**



పెద్దేముల్,మేజర్న్యూస్(ఫిబ్రవరి17):పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దేముల్ ఎంపీడీఓ బండి లక్ష్మప్ప బదిలీ పై సిద్దిపేట జిల్లాకు ట్రాన్స్ఫర్ అయ్యారు. బదిలీ పై వెళుతున్న లక్ష్మప్పకు పెద్దేముల్ ఎంపీపీ అనురాధ రమేష్ ఎంపీడీఓ కర్యాలయ ప్రాంఘనం లో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనురాధ,... ఎంపీడీఓ లక్ష్మప్ప కు శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కా ర్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది మరియు రె వ్య న్యూ సిబ్బంది పెద్దఎత్తున శాలువా లు పూల దండలతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ఎంపీడీఓ లక్ష్మప్ప మాకు మార్గదర్శకంగా ఉండి, మండల అభవృద్ధి కి సహకరించారు అని, ఒక తండ్రి లాంటి ఆఫీసర్ ను ఈ రోజు దూరం చేసుకోవడం చాలా భాదగా ఉందని కన్నీరు పెట్టుకున్నారు. ఎంపీపీ అనురాధ రమేష్ మాట్లాడుతూ..... నా తండ్రి సమానులైన ఎంపీడీఓ లక్ష్మప్ప గారు తనను కన్నా కూతురు లాగ చూసుకున్నారు?

అని, మండల అభివృద్ధి లో తమకు ఎంతో సహాయ సహకారాలు అందించారు అని సభా ముఖంగా భోరున ఏడ్చారు, లక్ష్మప్ప సార్ ఎక్కడ ఉన్న ఆయురారోఘ్యాలతో ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయమ్మ, నూతన ఎంపీడీఓ గా భాధ్యత లు చేపట్టిన హరీష్ కుమార్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రుక్మా పూర్ రమేష్,ఎం ఆర్ వో కిషన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజి రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో సుజుకి షోరూం ప్రారంభం



వికారాబాద్ మేజర్న్యూస్ (ఫిబ్రవరి 17): వికారాబాద్ జిల్లా కేంద్రంలో అనిరుధ్ ఆటోమేటివ్స్ సుజుకి షోరూంను సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ రీజినల్ మేనేజర్ కే.వెంకటేష్, సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సర్వీస్ రీజినల్ మేనేజర్ సత్య దేవ్ ప్రసాద్, జమ్ ఆటోమేటివ్స్ ఎల్.ఎల్.పి ఎం.డి ఈ.రాజు యాదవ్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సుజుకి మోటార్ సైకిల్ బుక్ చేసిన మొదటి కస్టమర్ కు వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ సుజుకి కంపెనీకి చెందిన అన్ని వాహనాలు అందుబాటులో ఉన్నాయని, వికారాబాద్ ప్రజలు తమకు నచ్చిన వాహనాన్ని మంచి ధరలో కొనుగోలు చేసుకోవచ్చు అన్నారు. షోరూమ్ తో పాటు సర్వీసింగ్ సెంటర్ కూడా అందుబాటులో ఉందని, ఈ సేవలను కూడా వినియోగదారులు ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సుజికి షోరూం ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన ఎస్. నారాయణ్ రెడ్డి



పెద్దేముల్,మేజర్న్యూస్(ఫిబ్రవరి17):పెద్దేముల్ మండల పరిధిలోని ఊరెంటి తండా లో నిరుపేద కుటుంబానికి చెందిన సలీబాయ్ మృతి చెందిన విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న పెద్దేముల్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షులు ఎస్.నారాయణరెడ్డి తన వంతు సహాయంగా సలీబాయ్ అంత్యక్రియలకు 5000 రూపాయలు, సలీ భాయ్ మనువడు శంకర్ నాయక్ చేతికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోపాల్, రతన్, డాకు నాయక్ తదితరులు ఉన్నారు.

## శివ స్వాముల మహాపడి పూజ



దోమ, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 17): పరిగి మండల ఘుడిసింగపుర్ గ్రామం, హిర్యానాయక్ తాండాలో శివ స్వాముల మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం దోమ మండల బుద్లాపూర్ గ్రామపంచాయతీ అనుబంధంగా ఉన్న చంద్ర నాయక్ తండాకు చెందిన శ్రీ శ్రీ కిషన్ గురు స్వామి శేఖర్ గురు స్వాముల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆహ్లాదకరంగా శివ స్వాములు వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోశివ స్వాములు హిర్య నాయక్, హీరామన్,రాజేందర్,వినోద్,రాజు, శ్రీనివాస్ ,జగయ్య, నరేష్, యాదగిరి, రవి, బొజ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ కురుమ భవనం ప్రారంభోత్సవం



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ కురుమ భవనాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో తెలంగాణ, కర్నాటక సీఎంలు రేవంత్‌రెడ్డి, సిద్దిరామయ్య, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తత్రేయ తదితరులు ప్రారంభించనున్నట్లు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన కురుమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప శనివారం తెలిపారు. కురుమ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని కురుమ సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మల్లప్ప, భాస్కర్, గోపాల్, నర్సప్ప తదితరులు ఉన్నారు.

## ఎంపీడీఓ మహేష్ బాబుని సన్మానించిన జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్

దోమ, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 17): నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దోమ ఎంపీడీఓ మహేష్ బాబుని జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, శనివారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహేష్ బాబు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని, ప్రభుత్వనీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమలింగం, ఏపీవో దస్తయ్య,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,తదితరులు పాలుగోన్నారు.

## విద్యార్థులకు ఉచిత కళ్ళద్దాల పంపిణీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో జనవరి 30 నాడు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు లోపం ఉన్న విద్యార్థులకు శనివారం నాడు లయన్స్ క్లబ్ ఆఫ్ సనత్ నగర్ వారు ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశారు. కంటి పరీక్ష చేసుకున్న విద్యార్థులలో దాదావు సగం మంది విద్యార్థులకు కంటి చూపు లోపం వుండడం ఆలోచించ దగిన విషయం అని ప్రిన్సిపాల్ డాక్టర్ అలివేలు మంగమ్మ అన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిదులు జివి రమణారెడ్డి, రామశాస్త్రి, ఆర్కె రెడ్డి ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు.



## ఉస్మానియా ఆసుపత్రిలో కొత్తగా విధుల్లో చేరిన నూతన నర్సింగ్ ఆఫీసర్లను అభినందించిన సూపరింటెండెంట్

సిటీబ్యూరో,మేజర్న్యూస్:ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక సుదూర ప్రాంతాలనుంచి ఉస్మానియా ఆసుపత్రికి చేరిన పేద రోగులకు మానవతాధృక్పథంతో స్పందించి, వైద్య సేవలు అందించాలని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిన నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాలను అందజేసిన నర్సింగ్ ఆఫీసర్లలో, ఉస్మానియా ఆసుపత్రిలో ఖాళీగానున్న 137 మంది నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులకుగాను 115 మంది కొత్తగా నర్సింగ్ ఆఫీసర్లు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ప్రత్యేకంగా తన కాన్ఫరెన్స్‌లో నూతనంగా విధుల్లో చేరిన నర్సింగ్ ఆఫీసర్లతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారినుద్దేశించి డా. బి. నాగేందర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో ఓర్పు సహనంతో విధులు నిర్వహించి,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి,రోగులనుంచి తగిన ఆదరణను చూరగొనాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికివచ్చే రోగులను అక్కున చేర్చుకుని,వైద్య సేవలు అందించాలన్నారు. రోగి సహాయకులపట్ల ఏమాత్రం ఛీదరించుకోరాదని,వారితో అప్యాయంగా పలకరించి,వారిలో మరింత మనోధైర్యాన్ని నింపేందుకు తోడ్పడాలన్నారు. కొత్తగా విధుల్లో చేరిన నర్సింగ్ ఆఫీసర్లు నిత్యం క్రమశిక్షణ,సమయ పాలనను పాటించి, ఉస్మానియా ఆసుపత్రి పేరు,ప్రతిష్టలను నిలబెట్టుకునేవిధంగా వ్యవహారించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నర్సింగ్ ఆఫీసర్లు విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించిన,సమయం పాలనను పాటించకపోతే,వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరిన నర్సింగ్ ఆఫీసర్లకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ వారికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ. డా. సాయిశోభ,ఆర్.ఎం.ఓ. అనురాధ,గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి గోవర్ధన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మున్నూరు కాపు సంఘం నేతలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మాజీ శాసనసభ సభ్యులు, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా నివాసంలో మున్నూరు కాపు సంఘం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ యూత్ విభాగం అధ్యక్షులు దేశెట్టి శివ పాల్గొని శాలువతో సత్కరించి, పూల బొకేలు అందించి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని, ఆ భగవంతుడు నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కేంద్ర మాజీ మంత్రి, గారపాటి రేణుకా చౌదరి ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రం రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రేణుకా చౌదరి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చున్ను పాషా, గోపాల్ రెడ్డి, యాదగిరి, నయీమ్, రమేష్, అస్లాం, నరేష్ పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన కేసీఆర్ : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్య మాన్ని నడిపించిన కేసీఆర్ ఉద్యమ సార,దిగా విజయం సాధిం చారని, ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ జాతిపితగా ప్రజల హృఎదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, తెలంగాణ ఏర్పాటుతో తన కల సాకారం